LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

మార్చి 2018

## జీవితాన్ని మార్చిన వినూత్న శస్త్ర చికిత్స



ఏడేళ్ళ క్రితం రంజిత్ సున్నంవలన కాలిన గాయంతో తన ఎడమకంటి చూపును పోగొట్టుకున్నాడు. అతని కన్ను వెలుపలికి పొడుచుకువచ్చిన ముద్దతో (అతని చేతిలోని చిత్రంలో ఉన్నవిధంగా) వికారంగా తయారయింది. స్థానిక డాక్టర్లు అతని చూపు ఎప్పటికీ తిరిగిరాదని వదిలేసారు. నిరాశతో అతను తన వికారమైన కంటిని తొలగించుకోవడానికి ఎల్విపిఇఐకి వచ్చాడు. కానీ, అతనికోసం ఎల్విపిఇఐలో ఒక అద్భుతం వేచి ఉన్నది. డా సయన్ బాసు నేతృత్వంలో ఒక డాక్టర్ బృందం ఎల్విపిఇఐలో డా వీరేందర్ సింగ్ సాంగ్వాన్ రూపొందించిన స్లెట్ లేదా సింపిల్ లింబల్ ఎపిథెలియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనే ఒక నూతన స్టెమ్‌సెల్ మార్పిడి శస్త్రచికిత్స చేసారు. ఇప్పుడు రంజిత్ చూపునేకాక,తన ఆత్మవిశ్వాసాన్ని, నవ్వును కూడా తిరిగిపొందాడు. రంజిత్ లాగా భారతదేశం అంతటినుంచీ, అన్ని వయసుల రోగులు ఎంతమందో ఈ జీవితాన్ని మార్చగల శస్త్రచికిత్స వలన ప్రయోజనం పొందారు

ప్రియమైన డా అక్షయ్ బడకెరే, నా కూతురు మరియు నా భార్య మెల్లకన్ను చికిత్సా సమయంలో మీ సహకారానికి నా ధన్యవాదాలు. మీ వద్దకు రాక పూర్వం దీనిని ఎలా సరిచేయాలో అని నేను కొంత ఆందోళన చెందాను. నా భార్యకు, పాపకు ఈ సౌందర్య చికిత్సచేసి నా వ్యక్తిగత జీవితాన్ని మీరు మరింత ఆహ్లాదకరం చేసారు.

**కోట్ల రాజు**

## సాంకేతిక పరిజ్ఞానంతో రోగి సంరక్షణ



ఆంధ్రప్రదేశ్ కాంశికోటకు చెందిన 44 ఏళ్ల డి పార్వతి తన పొలాలలో పనిచేస్తున్నప్పుడు ఆమె ఎడమకంటికి గాయమై తీవ్రమైన నొప్పి, ఎరుపుదనంతో బాధపడింది. చివరికి తన కళ్ళను, ముఖ్యంగా ఎండలో, తెరవలేని స్థితికి వచ్చి ఇంట్లోనే ఉండిపోయేది. తన గ్రామంలోని ఎల్విపిఇఐ దృష్టి కేంద్రానికి వచ్చి, అక్కడి విజన్ టెక్నీషియన్ ఎస్ కళ్యాణిని సంప్రదించింది. ఇన్ఫెక్షన్ ఉన్నదని అనుమానించిన కల్యాణి వెంటనే రోగి కంటి ఫోటోలను తీసి, అన్ని దృష్టి కేంద్రాలలో అందుబాటులో ఉన్న టెలీఆప్తల్మాలజీ సౌకర్యం ద్వారా వాటిని హైదరాబాద్ ప్రాంగణంలోని నిపుణులైన డాక్టర్లతో పంచుకుంది. ఆమె ఈ సాంకేతిక పరిజ్ఞాన సంబంధిత నైపుణ్య మార్గదర్శకత్వంలో తదుపరి సంరక్షణ మరియు చికిత్సకై పార్వతిని విశాఖపట్నంలోని తృతీయశ్రేణి కేంద్రానికి పంపగలిగింది. అక్కడ డా మెర్ల్ ఫెర్నాండెజ్ వివరంగా కంటిపరీక్షచేసి చుక్కల మందును ఇచ్చారు. రెండు ఫాలో–అప్ సెషన్ల తరువాత ఇన్ఫెక్షన్ తగ్గింది. తీవ్రమైన నొప్పి, ఎరుపుదనం తగ్గడంతో ఉపశమనం పొందిన పార్వతి ఇప్పుడు తన పనికి తిరిగివెళ్లాలని ఎదురుచూస్తున్నది. సమయోచిత చికిత్సనందించినందుకు ఎల్విపిఇఐ బృందానికి చాలా కృతజ్ఞతలు తెలియజేసుకున్నది.